'గాజా' ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న జాతి నిర్మూలన దాడులను ఖండించండి

నెహ్రూ చౌక్, అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : పాలస్తీనా భు భాగమైన "గాజ" పౌర ఆవాసలపై బాంబు దాడులను ఇజ్రాయిల్ మొదలు పెట్టి నెల రోజులకు పైగా కావస్తున్నదనీ, "గాజా" ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులలో ఇప్పటివరకు సాధారణ పౌరులు 12,000 మంది చనిపోయారని, అందులో పసిపిల్లలు నాలుగు వేలకు పైగా ఉన్నారని అమెరికా సామ్రాజ్య వాదుల అండదండతో ఇజ్రాయిల్ చేపట్టిన పాలస్తీనా జాతి నిర్మూలన హత్యాకాండాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కేంద్రంలో గల నెహ్రూచౌక్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.గత 70 ఏళ్లుగా ఇజ్రాయిల్ 'పాలస్తీన' ప్రజలను నిర్వాశితులను చేస్తూ వారి భు భాగాలను ఆక్రమిస్తున్నది. పాలస్తీన భూమిలో, సైనిక దళాల సహాయంతో ఇజ్రాయిల్ ఆవాసాలను ఏర్పటు చేస్తూ వస్తున్నది. పాలస్తీనాకు చెందిన "గాజ" ప్రాంతాన్ని ఒక బహి రంగ కారగారం (జైలుగా) ఇజ్రాయిల్ మార్చింది. ఇజ్రాయిల్ చేస్తున్న జాతి నిర్మూలన దాడులకు అమెరికా, బ్రిటన్ మరియు ఇతర యూరోపియన్ దేశాలు ఆర్థిక, ఆయుధ సహాయం చేస్తూ వస్తున్నాయని తెలియజేసారు. కాల్పుల విరణ పాటించి, క్షత గాత్రులకు, పిల్లలు, మహిళలు, వృ ద్ధులకు అత్యవసర సహాయం అందించ దానికి సహకరించాలని కోరుతూ, ఐక్య రాజ్య సమితి చేసిన తీర్మానాన్ని 120 దేశాలు అనుకూలంగా ఓటు వేయగా అమెరికా వ్యతిరేకించింది, మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఓటింగ్ లో పాల్గొనకుండా గైరుహాజ రయ్యింది. అలీన దేశాల నాయకు రాలుగా పాలస్తీన ప్రజలకు అండగా నిలిచిన భారత దేశ విదేశాంగ విధానాన్ని మోడీ సర్కార్ వదిలేసి ఇజ్రాయిల్, అమెరికాలను బలపర్చిందని, మన దేశపు ఇరుగు పొరుగున వున్న అతి చిన్నచిన్న దేశాలు సహితం "కాల్పుల విరణమ"కు అను కూలంగా ఓటు వేయగా ఇజ్రాయిల్, అమెరికాలకు సాగిలపడి మోడీ సర్కార్ దేశం పరువు తీసిందని సిపిఎం సీనియర్ నాయకులు ఏ.బాలకృష్ణ ఈ సందర్భంగా గుర్తుచేసారు. . పాలస్తీన ప్రజల స్వతంత్ర పోరాటానికి మేము సంఘిభవాం ప్రకటిస్తున్నాం. అమెరికా అండతో ఇజ్రాయిల్ ఇప్పటి వరకూ ఆక్రమించిన పాలస్తీన భు భూభాగాలను బేషరతుగా వప్పగించాలి. అప్పటివరకూ, ఇది వరకు దక్షిణ ఆఫ్రికాను బహిష్క రించినట్లుగా ఇజ్రా యిల్ను అంతర్జా తీయంగా బహిష్క రించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కన్వీనర్ టీఎస్ అజయ్ కుమార్ అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని గౌరవించి తక్షణం కాల్పుల విరమణ ప్రక టించాలని, ఇజ్రాయిల్ బాంబు దాడు లలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు వైద్య సదుపాయం మరియు పాలస్తీనా ప్రజలకు మానవతా సహాయాన్ని అంది ంచాలని వామపక్ష పార్టీల తరఫున సిపిఐ, సిపిఎం అనకాపల్లి జిల్లా నాయకులు కె యస్ సన్యాసిరావు, అప్పలరాజు గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనాధ బాలలకు నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక్ ప్రాంతం పరిధి 40 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో గల జీసస్ కంపర్ట్ హెూంలో గల అనాధ బాలలకు భగవాన్ పితామహ పత్రీజీ అవతరణ మహెూత్సవం సందర్భంగా శనివారం వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు చేతుల మీదుగా పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు శివగణేష్, డాక్టర్ భాగ్య సత్య నారాయణ రెడ్డి, పద్మ, సన్రైజ్ వ్యవస్థాపకులు ఈశ్వర రావు, భాను పరివేక్షణలో నిత్యావసర వస్తువులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వరపల మహేష్ 60 వార్డు నాయ కులు ఆదారి హరీష్, బాలప్రసాదు, గంగరాజు, కిషోర్, పండు, నూకరాజు, రమేష్, మిగతా ట్రస్ట్ సభ్యులు జైసి హెూమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మందు గుండు సామాగ్రికి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి : ఎస్ఐ నరసింహమూర్తి

విశాలాంధ్ర - ఆనందపురం : అందరూ దీపావళి జాగ్రత్తగా జరుపుకోవాలని, దీపావళి సంబరాలకు ఏర్పాటు చేస్తున్న మందు సామాగ్రి దుకాణదారులు నిబంధనలు పాటించి అమ్మకాలు జరపాలని ఆనందపురం లాండ్ ఆర్డర్ ఎస్సై నరసింహమూర్తి పేర్కొన్నారు. ఆనందపురం బీపీ కల్లాల రోడ్లో ఏర్పాటుచేసిన 6 దుకాణా నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు ఆదివారం సాయంత్రం 6:00 లోపు అమ్మకాలను ఆపు చేయాలని దుకాణాల వద్ద మంచినీరు, ఇసుక బస్తాలు, సేఫ్టీ మెటీరియల్ అందరూ తప్పకుండా ఉండేటట్లు చూసు కోవాలన్నారు. టపాకాయలు వెలిగించేటప్పుడు అందరూ కూడా కాటన్ దుస్తులు ధరించాలని ,చిన్న పిల్లలను దూరంగా ఉంచి దీపావళి జరపాలని అలాగే ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అనుమతులు వర్తిస్తాయని తదుపరి విక్రయాలు ఉంటే కేసులు నమోదు చేస్తామని, క్రాకర్ షాపులు పరిధి సమీపంలో ఉన్న గృహస్థులకు ఆదివారం ఆరు గంటల తర్వాతే మందు ఉండని ముందుగా నోటీసులు జారీచేసామని ఆనందపురం సబ్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి తెలిపారు.

రౌతులపాలెంలో అంగనవాడి కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభ మండలం రేవిడి పంచాయితీ రౌతులపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని కోరాడ లక్ష్మణ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనందరి సీఎం జగన్మోహన్ రెడ్డి కుల,మత, వర్గ, పార్టీ, ప్రాంత బేధం లేకుండా సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సూరప్పుడు, రేవిడి నాయకులు కోన రమణ, మజ్జి శంకర్రావు, పాండ్రంగి సత్యం, ఒమ్మి పైడి నాయుడు తొగురోతు అబద్ధం ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పుట్ బాల్ పోటీలకు యస్.రాయవరం విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర - యస్. రా య వరం : మం డల కేంద్రం ఎస్. రాయ వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పుట్ బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయింది స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు కె. శ్రీను మాట్లాడుతూ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5, 6 తేదీల్లో కర్నూలు జిల్లా ఎన్నిగనూర్ ప్రభుత్వ హైస్కూల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కర్రి కావ్య అండర్ - 17 బాలికల విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఎస్ సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : గాజువాక నియోజకవర్గం 87 వార్డు సిద్ధార్థ నగర్లో రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సిద్దార్థ నగర్ లో పాడైన కాల్వర్టులు మరియు డ్రైన్ లను పరిశీలి వాటిని ఉన్నతాధికారులతో చర్చించి నిర్మించే విధంగా కృషి చేస్తామని అనంతరం సానిటరీ సిబ్బందితో పరిసరాలను శానిటేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయ రామరాజు, కనకసత్యం, జాన్ రమేష్, పాల్ రిచర్డ్ సన్,సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయం సిబ్బంది సంధ్య శ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రియల్ అడ్మిరల్గా రాజేష్ దాన్కర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తూర్పు నాది ఖాతాలో రియల్ అడ్మిరల్ గా రాజేష్ దాన్ కర్ బాధ్యతలు శనివారం స్వీకరించారు. 33 సంవత్సరాలుగా ఫ్లాగ్ ఆఫీసర్ గా పనిచేసిన ఆయన అనేక యుద్ధనౌకల్లో పనిచేస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ సేవలందించారు. ఢిల్లీ , ముంబైలో విక్రమ్ ఆదిత్య నౌకలో పనిచేశారు. నావెల్ వార్ కాలేజీలో అధికారి గా కూడా పని చేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ లో ఓవరాల్ కమాండ్ అధికారిగా పనిచేశారు. గడిచిన 11 నెలల్లో ఈస్ట్ న్ ఫీట్ లో వివిధ బాధ్యతలు నిర్వహించి రీల్ అడ్మిరల్ గా తూర్పు నౌక దళంలో క్రియాశీలక అధికారగా బాధ్యతలు చేపట్టారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన గాయత్రీ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆంధ్ర యూనివర్సిటీ డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ఆనందపురం మండలంలో గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డి. అప్పలరాజు తెలిపారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో చిల్ల పద్మావతి 9.33, పి సుకన్య 9.3, బి ఎస్సి కంప్యూటర్ విభాగంలో ఎల్. భువనచంద్ర 8.9 మార్కులు సాధించారు. విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో, కళాశాల డైరెక్టర్ బి.రామకృష్ణ ప్రిన్సిపల్ అప్పలరాజు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ మేరకు కళాశాల డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ అవకాశాలు, సద్వి నియోగం చేసుకొని విద్యా నైపుణ్యాల ద్వారా ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వ , ప్రైవేట్ రంగాల్లో సాధించవచ్చు అని, కళాశాల అందిస్తున్న ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులు రాణించారని తెలిపారు .ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డైరెక్టర్ దుక్క అప్పలరాజు, డైరెక్టర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం లారీ బోల్తా

విశాలాంధ్ర - కొమ్మాది : మధురవాడ జాతీయ రహదారి కొమ్మది జంక్షన్ సమీపంలో మద్యం లారీ బోల్త తో రోడ్డు పై మద్యం పెట్టెలు, బాటిల్స్ రోడ్లపై పడి పోవడంతో అనేక బాటిల్స్ చితికిపోయాయి. దీంతో కాసేపు ట్రాఫిక్ స్తంభించుకోవడంతో స్థానికంగా ఉన్న వారంతా మద్యం బాటిల్లో తీసుకోవడానికి ఎగబడ్డారు. వేగంగా వస్తున్న మద్యం సరఫరా లారీ బోల్తా కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే సహాయ చర్యలు చేపట్టి రోడ్డును క్లియర్ చేసి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు ఎస్సై జోగా రావు తెలిపారు. తుని అంబాజీపేట కు చెందిన తిర్యాదుల దావీదు (22) తన స్నేహితుడైన బీర అనిల్ కుమార్ తో కలిసి మోటార్ సైకిల్ పై మండలంలోని రాజవరం బీచ్కి వెళ్లి తిరిగి వస్తుండగా శ్రీరాంపురం గ్రామ శివారు అమ్మవారు గుడి వద్ద ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ స్కిడ్ అవడంతో ఇద్దరు కింద పడ్డారు. ఈ ప్రమాదంలో దావీదు తల వెనుక తీవ్ర గాయం ఏర్పడింది. 108 సహాయంతో తుని ప్రభుత్వాసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతిని తండ్రి తిర్యాదుల శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

ఏ విషయమైనా లిఖితపూర్వకంగా ఉండాలి

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి దంప తులు, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి. శ్రీనివాస రావు తదితరులు దర్శించు కున్నారు. కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఏ.ఈ.ఓ సూర్య భ్రమ రాంబ పర్య వేక్షకులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత అవంతి కప్పస్తంభం ఆలింగనం చేసుకుని స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. కార్యనిర్వణాధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పిదప ఎమ్మెల్యే ను కలసి కొండపై ఉన్న సింహగిరి వర్తక సంఘం కలసి దుకాణాల సము దాయం విషయమై సమస్య ను వివరించారు. అందుకు ఎమ్మెల్యే అటు వారిని ఇటు ఈఓ, ఈఈ లకు ఏ విషయమైనా లిఖిత పూర్వకంగా తనకు అందజేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

ఆనంద దీపావళితో సుఖ సంతోషాలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ప్రతి ఇంటా దీపాలు వెలిగి సుఖ సంతో షాలతో జీవితం ముందుకు సాగాలని ప్రముఖ సినీ డైరెక్టర్ దుగ్గువలస దివాకర్ అన్నారు. కూర్మన్నపాలెం శిష్ట కరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపావళి ప్రమిదల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆనంద దీపావళి జరుపు కోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా వెలుగులు నింపాలని వేడుకు న్నారు. కూర్మన్నపాలెం శిష్టకరణాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు విశేషమైనవని, ఇతర శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్ వీఎన్.గోపాల్, ప్రతినిధులు డబ్బీరు గురునాథం తదితరులున్నారు.

నేటి నుంచి మూతపడిన పర్యాటక కేంద్రాలు

డిమాండులు పరిష్కారానికై కార్మికుల సమ్మెబాట

విశాలాంధ్ర - అనంతగిరి : పర్యాటకశాఖ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని నేటి నుంచి కార్మికులు సమ్మెబాట పట్టారు. అల్లూరి జిల్లాలో గల ఆరు యూనిట్లలో సుమారుగా 300 మంది పర్యాటకశాఖ కార్మికులు సమ్మె చేయడంతో పర్యాటకశాఖ అతిథి గృహాలు, పర్యాటక కేంద్రాలు శనివారం నుంచి మూతపడ్డాయి. 2010లో జరిగిన ఒప్పందాలు అమలు పరచాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సర్వీస్ మరియు క్వాలిఫికేషన్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి కార్మికులకు పదోన్నత కల్పించాలని, డెలివేజ్ కార్మికులందరినీ ఆప్కాస్లో కలపాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలని వంటి డిమాండ్లతో పర్యాటకశాఖ అధికారులతో ఎన్ని మార్లు చర్చలు జరిపిన ఫలితం రాకపోవడంతో సమ్మెబాట పట్టినట్లు కార్మికులు తెలుపుతున్నారు. శుక్రవారం నాడు అరకులోయ హరిత రిసార్ట్స్లో యాజమాన్యం కార్మికులకు జరిగిన చర్చలు కూడా విఫలమవడంతో శనివారం నుంచి సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. మండలంలో తైడ జంగిల్ బెల్స్, బొర్రా గుహలు, అనంతగిరి రిసార్ట్స్, వంటివి మూతపడడంతో వచ్చే పర్యాటకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోజు నిరాశతో వెను తిరుగుతున్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అనంతగిరి జిల్లా పరిషత్ సభ్యులు గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సిఐటియు కూడా మద్దతు తెలుపుతున్నట్లు మండల కార్యదర్శి , నాగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ జిల్లా అధ్యక్షులు నరసింహులు, వి అంజలి రావ్, బాబురావు, సోమేశ్, గాశి, అర్జున్, బుద్దురాజు, గురు టోకూరు సర్పంచ్ కిలో మోసియా అడ్వకేట్ సోముల రాంబాబు తదితరులుపాల్గొన్నారు.

నగరాలను బిసి - డిలో చేర్చడం హర్షణీయం

విశాలాంధ్ర - మధురవాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నగరాలను రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బిసి - డి వర్తించేలా జీవో విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. ఎండాడ లా కాలేజ్ రోడ్ లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 6 జిల్లాల్లో నగరాలను బీసీలను చేస్తే, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పది అడుగులు ముందుకేసి కొత్త 26 జిల్లాల్లో బీసీ-డీలో చేరుస్తూ జీవో విడుదల చేయడం వల్ల ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. నగరాలను గుర్తించి విజయవాడ నగర మేయర్ గా, దుర్గగుడి చైర్మన్ గా వంటి అనేక పదవులు ఇవ్వడంతోపాటు తనను నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ గా నియమించడం పట్ల ముఖ్యమంత్రికి సుజాత కృతజ్ఞతలు తెలియజేశారు. 26 జిల్లాల్లో ఉన్న నగరాలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు కోరికాన మోహన్ రావు, వాండ్రాసి శ్యామల, గుజ్జారి లలిత, నాగోతి పార్వతి, బాయన మినా,పార్టీ నాయుకులు రవి రెడ్డి, పెంద్ర అప్పన్న పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర - భీమిలి : స్థానిక ఒకటవ వార్డు జివియంసి ప్రాథమిక పాఠశాల బంగ్లా మెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో స్వతంత్ర భారతదేశంలో మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యా వ్యవస్థలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు ఫలితంగా ఎంతో మార్పు వచ్చిందని తద్వారా ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించినదని తెలియజేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడుగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రిగా పనిచేశారని అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్"అని 'అబుల్ కలాం' అనేది బిరుదని 'ఆజాద్' కలంపేరని ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించారని నిన్న సాయంత్రం జరిగిన పాఠశాల కార్యక్రమంలో విద్యార్థులకు తెలియజేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరని అతను ప్రఖ్యాత పండితుడు, కవి గా ప్రసిద్ధి చెందారని వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడని భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసారని, ఇతని ఆత్మకథ ఇండియా విన్స్ ఫ్రీడం ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.భారత ప్రభుత్వం ఇతని మరణానంతరం భారతరత్న ఇచ్చి గౌరవించిందని తెలియజేశారు. ఇతడి జన్మదినం నవంబరు 11 ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల పంట : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర - హుకుంపేట : సిఎం జగ న్మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల పంట అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పల్లె నిద్ర, పల్లెకుపోదం కార్యక్రమం లో భాగంగా గూడ గ్రామంలో నాయ కులతో కలిసి రాత్రి బస 'చేసిన అనంతరం వేకువ జామునే గూడ గ్రామంతో పాటు కోడేలి, గొచ్చరి, మతం గ్రామల్లో చలిని సైతం లెక్క చేయకుండా ఇంటింట తిరుగుతు, అమ్మ, నాన్న బాగున్నార అంటు ఆప్యాయతంగా పలకరించారు. వారికి అందుతున్న పథకాలపై వివ రించారు. కోడేలి గ్రామంలో పార్టీ జెండా అవిస్కారించిన అనంతరం, గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కరపత్రాలు పంపిణి చేశారు. గ్రామ సమీపంలోని గిరిజన రైతులు సాగు చేసిన వరీ పంటను నూర్పుల్లో కాసేపు గిరిజనులతో కలిసి నూర్పి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఏ బేదం లేకుండా ప్రతీ ఇంటికి సంక్షే మ పథకాలు ప్రభుత్వం అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీ సీ సభ్యుడు రేగం మత్యలింగం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఓ.సామ్యేల్, జిల్లా సాంస్కృతికి విభాగం అధ్యాక్షుడు దిలిఫుమార్, జెసీయస్ మండల ఇంచార్జీ కే రామకృష్ణా, మండల వైస్ఎంపిపి ప్రియంక, నాయకులు కోటిబాబు పాల్గొన్నారు.

జగనన్నకు బహుమతిగా ఇవ్వాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 92 వ వార్డు వెంకటా పురం 460 సచివాలయానికి సంబంధించి ఆర్పీలు, వాలంటరీలు, గృహసారధులు, కన్వీనర్లు, కార్యకర్తలతో సమా వేశం జరిగినది. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ప్రియతమ నేత శ్రీ ఆదారి ఆనంద్ కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తూ సొంత నిధులతో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఈరోజు తన సొంత నిధులతో అక్కా చెల్లెమ్మలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో మనందరం మన అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ అఖండ మెజారిటీతో గెలిపించి మన జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, కంపర కోటేశ్వరరావు, అభిరామ్, కనకరాజు, బాలు, లోకేష్ రెడ్డి, పీతల అప్పలరాజు, నానాజీ, గోపి, ఇల్లపు సత్యనారాయణ, మనోహర్, సురేష్, బలిజ అప్పలనాయుడు, జగదీష్, బాబురావు, శంకర్రావు, అప్పలరాజు, ఆర్పీలు, శ్రీ ఆదారి ఆనంద్ కుమార్ గారి స్టాఫ్ త్రినాథ్, తేజ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - నర్సీపట్నం : అల్లూరి యువ గిరిజన సేవా సంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మదర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో సంపత్ వినాయక ల్యాబ్ నర్సీపట్నం లో మెగా రక్తదాన శిబిరాన్ని హెల్పింగ్ హ్యాండ్స్ సేవ సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రక్తదాన శిబి రానికి స్వచ్ఛందంగా 34 మంది రక్తదాతలు వచ్చి బ్లడ్ డొనేషన్ చేశారు. అనంతరం పెద్ద బొడ్డుపల్లి నిరాశ్రయుల గృహంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాస్పిటల్ డాక్టర్ జి వి రాజు, ఉమన్నారాయణ హాస్పిటల్ డాక్టర్ మల్లికార్జున్, వీవీఎస్ నర్సింగ్ హెూమ్ డాక్టర్ రాజు (ఆర్థోపెడిక్), రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుమార్ బాబు, చిన్నా, డౌనూరు ఎంపీటీసీ అప్పారావు, గాంధీ, కుర్జి శ్రీను, మాజీ ఎంపీటీసీ శివరాం,నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం పెద్దలు, మరియు హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు అల్లూరి యువ గిరిజన సేవా సంఘం సభ్యులు, రక్తదాతలు, యువత పాల్గొన్నారు.

కైట్స్ స్కిల్స్ విద్యాసంస్థలో దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : కైట్స్ స్కిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోపాలపట్నం బ్రాంచ్లో అడ్వాన్స్ దీపావళి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థ చైర్ పర్సన్ నాదెళ్ల జ్యోతి, మేనేజింగ్ డైరెక్టర్ మన్మథ రావు, ప్రతినిధులు శిల్ప, వరలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొని సందడి చేసారు. ఈ వేడుకలో ముఖ్యఅతిథిగా సంస్థ సీఈవో గొర్లె రామనాయుడు పాల్గొని సంస్థ సిబ్బంది, విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు. దీపావళి ప్రత్యేకత గురించి వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులు స్కిల్స్ నేర్చుకుని ఉపాధి పొందాలని ఉద్భోదించారు. స్కిల్ డెవలప్మెంట్ పిల్లలకు కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు అందచేసారు.

20న జరిగే సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గాజువాక : వామ పక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యం లో ఈ నెల 20 న గాజువాక లయన్స్ క్లబ్లో ఉక్కు ప్రైవేటీకరణ, రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలపై సదస్సు జరుగుతుందని సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక పోతిన సన్యాసిరావు భవన్ లో గాజువాక నియోజక వర్గ సీపీఐ సమావేశం కెంగువ అచ్చుత రావు అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ, రైతు, వ్యవసాయ, కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపు నిచ్చారు. విజయవాడలో ఈ నెల 27, 28 తేదీలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారత్ బచావో కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్య క్రమాలలో కార్యకర్తలంతా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరు చేయాలని అన్నారు. ఈ సమా వేశం లో నాయకులు ఏళ్ళేటీ శ్రీనివాస్, జె.రామ కృష్ణ, జి.ఆనంద్, పళ్లేటీ పోలయ్య, కె.రాజ బాబు, తాండ్ర కనక రాజు, అప్పా రీ విష్ణు మూర్తి, కె.పోతన్న, మాధవ రావు, కె.వనజాక్షీ, పి.సూర్య పద్మ, సోమేష్, పాల్గొన్నారు.

టీడీపీ-జనసేన పొత్తులో భాగంగా మనదే అధికారం : పంచకర్ల

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో హరిపురంలో గల నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన శనివారం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శ్రీరామదాసు సభాధ్యక్షులుగా నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష బాబు మాట్లాడుతూ వారస త్వంతో కాకుండా జవసత్వాలతో రాజకీయం చేస్తున్న ఒకే ఒక వ్యక్తి సుందరపు విజయ్ కుమార్ అని అలాంటి ఆయనను నియోజకవర్గ ఎమ్మెల్యే చూడ ాలని తనకు కుతూహలంగా ఉందన్నారు. రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దగ్గర విజయ్ కుమార్ కి మంచి పేరు ఉందన్నారు. టిడిపి-జనసేన పొత్తులో భాగంగా నియోజకవర్గం నుంచి సుందరపు విజయ్ కుమార్కి సీట్ వస్తుందని ఆయనకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు రాజకీయాలలో అత్యంత సన్ని హితమైన వ్యక్తి పంచకర్ల రమేష్ బాబని, ప్రజారాజ్యంలో ఆయన గెలిచిన తర్వాత తాను టీడీపీలోకి వెళ్ళడానికి ఆయన సలహా తీసుకున్నానన్నారు. జన సేనలో ప్రయాణం అత్యంత కష్టతర మైనదని, తాను టివి ఛానెల్ లలో డిబేట్ కి వెళ్లి నప్పుడు ఎన్నో బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని, కానీ ఏనాడు తాను భయపడ లేద న్నారు. రమేష్ బాబు లాంటి అనుభవజ్ఞులను జనసేన ఆహ్వానించి భాధ్యత లివ్వడం సంతోష కరమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో గల వది నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిపించడానికి ఒక బృందంగా ఏర్పడి పనిచేయాలని నాయ కులకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జనపురెడ్డి శ్రీనివాస రావు, జనసేన పార్టీ యల మంచిలి టౌన్, రూరల్ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, లాలం సోము నాయుడు, రాంబిల్లి మండ లాధ్యక్షులు వప్పల నూకన్నదొర, మునగపాక పార్టీ అధ్యక్షులు పరశురాం, చోడిపల్లి అప్పారావు, జనసేన నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు మోటూరి శ్రీవేణి, సరోజిని, జ్ఞానేశ్వరి, సురేఖ, సర్పంచ్ సన్యాసినాయుడు, సీనియర్ జనసేన నాయకులు గుర్రాల శేఖర్,సమన్వయ కమిటీ మెంబర్ కొఠారు నరేష్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో జన సైనికులు పాల్గొన్నారు.

వైసీపీకి రైతు సమస్యలు అంటే చిన్న చూపు

- అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి
- టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : కరవు పరిస్థితుల్లో కష్టాలో ఉన్న రైతులను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గాలికొదిలేశారని, సామాజిక సాధికారత ముసుగేసుకుని బస్సు యాత్రల పేరుతో మంత్రులు విహార యాత్రలు చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామ పంచాయితీ బొజ్జన్న కొండ పరిసరాల్లో ఎండిపోయిన వరి పొలాలను శనివారం బుద్ధ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. జిల్లాలో కరువు పరిస్థితులు వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఎండగట్టారు. గత జూన్ నెల నుంచి ఇప్పటివరకు జిల్లాలో19 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాలు లేక ఖరీఫ్ సాగు చేపట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు లేవని వైసీపీ ప్రభుత్వానికి తెలిసినా కనీసం పట్టించుకోలేదన్నారు. అనకాపల్లి, కసింకోట, రాంబిల్లి, ఎలమంచిలి, మునగపాక, నక్కపల్లి, బుచ్చయ్యపేట మండలాల్లో వరి పొలాలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. వర్షాలు లేక రైతులు కరువు కాటకాలతో అల్లాడిపోతుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం కనీసం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక పోగా కరువు లేదని రైతులను అవమానపరిచే విధంగా ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అనకాపల్లి జిల్లాలో 24 మండలాల్లో 20వేల ఎకరాల కు పైగా వరి పైరు ఎండిపోయిందన్నారు. ప్రభుత్వం మాత్రం 700 ఎకరాలు మాత్రమే వరి పైరు స్వల్పంగా ఎండిపోయిందని అనడం సరికాదన్నారు. వర్షాలు సరిగ్గా పడక పంటలు ఎండిపోవడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే, సీఎం జగన్ రెడ్డి తో సహా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు గుడివాడ అమర్నాథ్,బూడి ముత్యాల నాయుడులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. అప్పులు చేసి వేసిన వరి పంట ఎండల కు కళ్ళముందే మాడిపోతుంటే మంత్రులు కనీసం ఒక్క రైతుని కూడా పరామర్శించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతుల సమస్యల పరిష్కారం పట్ల వైసిపి ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు అన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో రైతు సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశామని, వర్షాభావ పరిస్థితుల్లో సాగునీటి ఇక్కట్లు లేకుండా రైతుల కోసం జలసిరి పథకం అమలు చేయడం ద్వారా ప్రతి రైతు పొలంలో బోరు వేయించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు సబ్సిడీ ఎరువులు, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎంతో ఉపయోగపడాల్సిన జలసిరి పథకాన్ని పూర్తిగా ఎత్తేసారన్నారు. టిడిపి హయాంలో జలాశయాల ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేస్తే, వైసిపి ప్రభుత్వం వచ్చాక పెద్దేరు, రైవాడ, కోణం జలాశయాలకు ఒక్క పైసా కేటాయించలేదని తెలిపారు. శారదాగ్రోయిన్లు, పంట కాలువల ఆధునీకీకరణ పనులు పూర్తిగా పడకేశాయని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు స్పందించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాను కరువు ప్రాంతం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు బారినపడి నష్టపోయిన రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయాలని, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రభుత్వం చూపాలని సూచించారు. ఇప్పటికైనా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి అనకాపల్లి జిల్లాను కరువు జిల్లా గా ప్రకటించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని బుద్ధ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు కనీసం 20,000 నష్ట పరిహారం చెల్లించాలని, జిల్లాను కరువు ప్రాంతం గా ప్రకటించకపోతే త్వరలోనే అన్ని మండలాల్లో టిడిపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకట్రావు, గుడాల సత్యనారాయణ, మల్ల శివన్నారాయణ ,పూడి త్రినాథ్ ,సాలాపు నాయుడు, మల్ల గణేష్, బుద్ధ భువనేశ్వర్, వి ల్లూరి రమణబాబు, కరణం వెంకటరమణ, కరణం సత్యారావు, పసుపులేటి సూకేశ్వరరావు, తోట గోవిందరావు, కర్రి కోటేశ్వరరావు, కర్రి సూరిబాబు ఉన్నారు.

సామాజిక సాధికార యాత్ర చూసి ఓర్వలేక ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతంగా ముగియంతో ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ప్రసారాలు చేస్తున్నాయని యువనాయకులు డాక్టర్ లక్ష్మీనరసింహారావు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి వేగి త్రినాథ్, శ్రీ సూర్యనారాయణ దేవాలయ చైర్మన్ కర్రి మహాలక్ష్మి నాయుడు అన్నారు. శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో రానున్న కార్తీక మాస ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో వెలసియున్న శ్రీ నాగదుర్గమ్మ జాతరకు మంత్రి చేతుల మీదుగా మంత్రి నివాసంలో ఆయన చేత పోస్టర్లు ఆవిష్కరింప చేశారు. అనంతరము వారు మాట్లాడుతూ. మున్సిపల్ స్టేడియంలో జరిగిన వైయస్సార్సీపి మొదటి దశ ముగింపు సామాజిక సాధికార యాత్ర, స్టేడియం జరిగిన బహిరంగ సభ అంతా కిక్కిరిసి పోయేంతగా ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేసి జగనే మళ్లీ సీఎంగా కావాలని కోరుకుంటూ వారి మద్దతు ప్రకటించారని అన్నారు.యాత్ర ఉదయం 11 గంటలకు కొత్తూరు , శిరసపల్లి జంక్షన్ వద్ద మొదలై సాయంత్రం ఏడు గంటలకు కార్యక్రమం ముగిసింది. చేసిన ఏర్పాట్లు ఎక్కడ ఏది ఆలస్యం కాకుండా, ఏది విఫలం అవ్వకుండా, ఎవ్వరూ ఇబ్బంది పడ కుండా, పోలీసు వారి సహాయ సహ కారాలతో చక్కగా నిర్వహించాలని తెలిపారు. ఇది చూసి వైసిపి శ్రేణులలో కొత్త ఉత్సాహం నిండితే, చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు వారి తప్పుడు ప్రచారాలను మరల మొదలుపెట్టారు. అశేష జన వాహినితో కిక్కిరిసిపోయిన మైదానం చూసి ఆనందోత్సాహాలతో సభ విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో పెంటకోట అప్పలనాయుడు, మారిశెట్టి శ్రీనివాసరావు, విజ్జపు ముకుంద ,తాడి నాగలక్ష్మి, నేతల చంద్రకళ, తగరంపూడి నరసింహారావు, విద్యాసాగర్ , పీలా రాజు తదితరులు ఉన్నారు. అనకాపల్లికి అమర్నాథ్ లాంటి వ్యక్తి ఎన్నుకోబడడం , ఈరోజు అందాలపల్లిగా మారుతున్న అనకాపల్లిలోని ప్రజలు ఆనందంతో ఓట్లు వేసే విధంగా వారి నాయకత్వం కనిపిస్తుందని తెలియజేశారు.

విశ్వరూప మహాసభకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ విశ్వరూప మహాసభకు మద్ద తుగా పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తోట నగేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు సలికే గోవిందరావు, తుమ్మలపల్లి కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్, అనంతపురం రాజు, ఆరుగుల మన్నయ్య, కాపారపు సత్తిబాబు, ద్రాక్షారపు నూకరాజు, గంపల దేవతమ్మ, తుమ్మలపల్లి నాగమణి, బేబమ్మ, సలికే నరసమ్మ, కాంతమ్మ, తుమ్మలపల్లి బోడియ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

విశాలాంధ్ర - పాయక రావుపేట : తుని రోటరీ క్లబ్ నిర్వహించే రంగం యువజ నోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఎల్‌కెజి నుండి ఆరవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్ణ శ్యామల, రామలక్ష్మి జడ్జి గా వ్యవ హరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు వర్మ, కార్యదర్శి కిషోర్ రెడ్డి, ట్రెజరర్ కె.గణేష్, యూత్ యాక్టివిటీస్ చైర్మన్ ప్రసాద్, డివి రాజు, వివేక్, సాయిబాబా, వీర్రాజు, సిహెచ్ మంగరాజు, పి.క్రిష్ణ బాబు, డి.సత్య సాయి, నర్సిబాబు, ఆర్‌వి.రావు, జి.బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు

విశాలాంధ్ర - హుకుంపేట : పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు కలుగుతుందని మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు, శనివారం మఠం కొత్తురు గ్రామంలో వెటర్నరీ అసిస్టెంట్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు విజ్ఞాన బడీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం గిరిజన రైతులతో ఆమె మాట్లాడుతూ పాడి పశువులు, మేకలు, కోళ్ల పెంపకం వలన ఆర్థికంగా మంచి లాభాలు ఉంటుందని పేర్కొన్నారు, ఇన్సూ రెన్స్ చేసి ఉండి మరణిస్తే ప్రభుత్వం నుండి ఒక్కో మేకకి 15 వేల రూపా యలు ఇన్సూరెన్స్ ఇస్తుందని అన్నా రు. కావున మేకలు పెంచే రైతులంద రూ.కేవలం 40 రూపాయలు ఇన్సూ రెన్స్ కడితే, మరణించినట్లయితే దానికి 6 వేల రూపా యలు ఇన్సూరె న్స్ వస్తుంది కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరా రు.20 మంది రైతులకు పశు హెల్త్ కార్డులను అందజేశారు,పశువులు, మేకలకు సరైన సమయం లో సచి వాలయం వెటర్నరీ అసిస్టెంట్ సక్ర మంగా మందులు అందజేస్తున్నా రా లేదా అని రైతులను అడగగా సమ యానికి అన్నీ విధాలుగా మందులు పంపిణీచేస్తున్నారని పశువులకు వ్యాధులు వచ్చిన వెంటనే స్పందిస్తు న్నారని రైతులు చెప్పగా వెటర్నరీ అసిస్టెంట్ సేవల పై ఆమె సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, గెమ్మెలి అప్పారావు, వాలింటర్ మహేష్ బాబు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో పరోక్ష సేవలు : ఈఓ

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆలయంలో నేడు నృసింహ హోమం జరుగ నున్నట్లు, ఇటీవల ప్రారంభించిన ఆన్ లైన్ టిక్కెట్ కు పరోక్ష సేవకు స్వాతి నక్షత్ర హోమం కు భక్తుల నుండి మంచి ఆదరణ వచ్చిందని ఈఓ ఎస్. శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో భక్తుల కోసం మరిన్ని ఆర్జిత సేవలు అందించాలని, అందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. అదేవిధంగా మొక్కులు, కానుకలు సింహాద్రి అప్పన్నకు అన్ లైన్ ద్వారా కానుకలు సర్పించేందుకు వీలుగా ఈ హుండీ కూడా అందుబాటులో ఉండేలా కట్టుదిట్టమైన సాంకేతికను భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

కాలిన గాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట : కాలిన గాయాలతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన మడత కొండయ్య (53) గత నెల 23వ తేదీన ఇంట్లో దీపారాధన చేసుకున్న అనంతరం ప్రమాదవశాత్తు తన కాలి వద్ద ఉన్న బాటిల్ తొక్కగా దానిలో ఉన్న పెట్రోలు దీపాలపై పడి పెద్దగా మంటలు వచ్చి కొండయ్య తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం తుని లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 18 రోజుల అనంతరం మృతి చెందాడు. మృతిని భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు

డీఎఫ్ఓ జిజి నరేంద్ర

విశాలాంధ్ర - మారేడుమిల్లి : మారేడుమిల్లి చీకటి గొప్పు, గాలిగోపురం సమీపంలో గత నెల ఆరో తేదీన అడవి గేదె వేటగాళ్ల బాణాలకు బలవడంతో, డీఎఫ్ఓ జిజి నరేంద్రన్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ఏకె ఆజాద్ ఆధ్వర్యంలో మారేడుమిల్లి పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఇల్లు అమ్ములను స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ దీపావళి నీపురస్కరించుకొని అడవిలోకి వేటకు వెళ్లడం ,అక్రమంగా అటవీ జంతువుల మాంసాన్ని రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నాటు తుపాకులు కలిగినచో స్వచ్ఛందంగా అటవీ క్షేత్రాధికారి కి అప్పగించవలసిందిగా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి రంపచోడవరం సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంలో పాల్గొన్న ఇండియన్ నేవీ ఉద్యోగులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నేవీ డే సెలబ్రేషన్స్‌లో భాగంగా నేవీ ఉద్యోగులు శని వారం డాక్యార్డ్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. రియల్ అడ్మిన్ ఆర్ రవి కమాండ్ మెడికల్ మెడికల్ ఆఫీసర్ ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తూర్పు నావికాతలం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రక్తదాన శిబిరాన్ని రీల్ అడ్మిన్ విజయ శంకర్, అడ్మిరల్ సూపర్డెంట్ నావెల్ డాక్ యార్డ్ తదితరులు పాల్గొని రక్త దానం చేశారు. 219 మంది ఈ రక్తదానంలో పాల్గొని జ్ఞాపకాలు పొందారు.

సేవ మార్గంలో హెట్రో పరిశ్రమ

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో శనివారం స్థానిక హెట్రో పరిశ్రమల చైర్మన్ బండి పార్థసారది రెడ్డి ఆదేశాల మేరకు రాజయ్యపేట గ్రామంలో సుమారు 50 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హెట్రో ప్రతినిధులు జివి సుబ్బారెడ్డి, ఎస్.కుల్లయ్యరెడ్డిలు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా హెట్రో ప్రతినిధులు మాట్లాడుతూ హెట్రో పరిశ్రమ చుట్టు ప్రక్కల గ్రామాలకు పూర్తి సహకారాన్ని అందిస్తుందని, ఈ కార్యక్రమంలో భాగంగా రాజయ్యపేట గ్రామంలో సుమారు 50 లక్షల అంచనా వ్యయంతో గ్రామానికి మంచి నీరు అందించే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్, నూకతాత ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్. సీనియర్ మేనేజర్ యన్.రాజారెడ్డి, సిహెచ్ శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, గ్రామస్తులు పిక్కి రాంబాబు, కామేష్, కోదండ, అప్పలరాజు, ఎంపిటిసి సత్య, తదితరులు ఉన్నారు.

సీఎంకి జాన్ వెస్లీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా తనను రెండోసారి నియమించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ మేరకు శనివారం విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి తనపై నమ్మకం ఉంచి రెండవసారి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించడం తన బాధ్యత మరింత పెంచిందన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో క్రైస్తవుల అభివృద్ధి కొరకు మరింత మెరుగ్గా తన సేవలను అందిస్తానని తెలియజేశారు.

శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు గత 5 రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్ - 2023 కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల విద్యార్థులు సుమారు 4500 మందికి సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ తదితర అంశాల జూనియర్, సీనియర్, విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజే తలకు అతిధులుగా పాల్గొన్న అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఎస్. సూర్య చంద్ర శేఖర్ ఆజాద్, పాయకరావుపేట సీఐ పి. అప్పలరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల అతిథులకు ఏర్పాటు చేసిన చర్చావేదిక ఉపాధ్యాయుల బోధన ద్వారా విద్యార్థి అభ్యసన సులభతరమా? లేక సహచర విద్యార్థుల ద్వారా నేర్చుకొనుట సులభతరమా? అనే అంశంపై బాల అతిధులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎస్. సూర్య చంద్ర శేఖర్ ఆజాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే విజయాలను అలవాటు చేసుకుంటే వారి జీవితంలో విజయాలు సులభతర మవు తాయని తెలిపారు. సీఐ పి. అప్పలరాజు మాట్లాడుతూ పరిపూర్ణమైన ఆరోగ్యం ఆటల ద్వారానే సాధ్యమ వుతుందని విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలు కూడా ఒక భాగం చేసుకోవాలని, శారీరక దృఢత్వం ద్వారానే మానసిక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి తో పాల్గొన్న ప్రతీ విద్యార్థి అభినందనీయుడని, విద్యార్థులకు నేటి తరంలో తల్లిదండ్రులు చక్కని ప్రోత్సాహ మిస్తున్నారని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ము న్ముందు మరిన్ని విజయాలతో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని దానిని వెలికితీసి వారిని ఉన్నత స్థానానికి తీసుకు వెళ్ళ డానికి వారికి కావలసిన మనో ధైర్యం పోటీలలో వచ్చిన విజ యాలు ప్రేరణ ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.వి.వి. ఎస్.మూర్తి, అకడమిక్ ఇంచార్జి లు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో పిల్లలకు పోటీలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ బాలోత్సవం ఆధ్వర్యంలో డిసెంబర్ 14,15, 16 తేదీల్లో నిర్వహించబోయే మెగా చిల్డ్రన్ ఫెస్టివల్ కు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో పత్రికా విలేఖరుల సమక్షంలో విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో విశాఖ బాలోత్సవం ఆహ్వాన సంఘం యొక్క గౌరవాధ్యక్షులు లయన్ డాక్టర్ ఎన్ ఎన్ వి దుర్గాప్రసాదరావు , అధ్యక్షులు పి.రఘు, ప్రధాన కార్యదర్శి జి ఎస్ రాజేశ్వరరావు,గౌరవ సలహాదారులు రోటరీ గవర్నర్ డిఎం రావు, నరవ ప్రకాశరావు, ఉపాధ్యక్షులు కె రమాప్రభ, దండు నాగేశ్వరరావు, మోదంబికా దేవి, ఎల్లాజీ, పరశురాం, బుజ్జి పాల్గొని విశాఖ బాలోత్సవం యొక్క వివరాలను తెలియజేసేరు. పిల్లల్లో సృజనాత్మకతను, జ్ఞానతృష్ణను, సామాజిక చైత న్యాన్ని దేశ భక్తిని, విశాల భావాలను ప్రోత్సహించడం విశాఖ బాలోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని ఇందుకు అనుగుణంగానే 16 సాంస్కృతిక, 41 వైజ్ఞానిక ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 8000 మంది పిల్లలు పాల్గొంటారని, బాలోత్సవాన్ని నిర్వహించుకోవడానికి సెయింట్ ఆంథోనీ స్కూల్‌ను పెద్ద మనసుతో ఆర్ సిఎం స్కూల్స్ యాజమాన్యం కేటాయించిందని, ఎంతో ఉత్సాహంగా నిర్వహించబోయే ఈ కార్యక్రమానికి సహృదయులైన దాతలంతా ముందుకొచ్చి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని, కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులలంతా తమ విద్యార్థినీ విద్యార్థులందర్నీ బాలోత్సవానికి ప్రోత్సహించి పంపించాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అష్రాఫ్, సంతోష్, ప్రసాద్ తదితరులు కూడా పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - మునగపాక : మండల కేంద్రమైన మునగపాక గ్రామం లో పాటి దిబ్బ ఏరియా లో బాబుషూరిటీ భవిషత్ గ్యారంటీ సూపర్ సిక్స్ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఇంచార్జి ప్రగడ నాగేశ్వరావు మహాశక్తి గురించి వివరించారు మహిళలతో మహా శక్తి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర రైతు కార్యదర్శి దాడి ముసిలి నాయుడు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పెంటకోట విజయ్ జిల్లా రైతు కార్యదర్శి మల్ల నరసింగ రావు మండలం తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆదారి జనార్ధన్ మండలం ఆర్గనైసిన్ సెక్రటరి దొడ్డి రమేష్ యూనిట్ ఇంచార్జి లు ఉల్లూరి నూక్ నరసింగ రావు, బొడ్డెడ మహేష్, సీనియర్ నాయకులు,మళ్ల నాయుడు, ఎక్స్ ఎంపిటిసి దాడి శ్రీను పాటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆదారి అబ్బాయి నాయుడు, చూ చుకొండ శంకర్,, శిరసా పెల్లి యూత్ లీడర్ మద్దాల శ్రీను అరభూపాలెం వార్డు మెంబెర్, పారునాయుడు దాడి అప్పలనాయుడు వాడ్రాపల్లి గ్రామ శాఖ మల్ల శేషు, కోయిలాడ రమణబాబు తిమ్మరాజుపేట సూరిశెట్టి రాము మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు

అక్కున చేర్చుకున్న జగనన్నకు దన్నుగా మేముంటామ్

నగరాల బీసీ కార్పొరేషన్ ఛైర్పర్సన్ పిళ్లా సుజాత

విశాలాంధ్ర - మధురవాడ : బీసీలు వెనుకబడిన వారు కాదు సమాజానికి వెన్నెముకలు అంటూ అక్కున చేర్చుకున్న మన ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి మరో మూడు దశాబ్దాలు ముఖ్య మంత్రిగాకొనసా గేందుకు బీసీలంతా దన్నుగా నిలుస్తామని నగరాల కార్పొ రేషన్ ఛైర్పర్సన్ పిళ్లా సుజాత ప్రకటించారు. శనివారం మధురవాడ లాకాలేజి రోడ్డులో గల వైయస్సార్ సిపీ కార్యాల యంలో ఆ పార్టి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వ ర్యంలో జరిగిన విలే ఖరుల సమావేశంలో వక్తలు మాటాడుతూ తమకు మళ్లీ బీసీల్లో చేర్చాలని కోరినా ఏ ముఖ్యమంత్రి స్పందించలేదని, వైయస్. రాజశేఖరరెడ్డి స్పందించి తమను బీసీల్లో చేర్చగా, ఆయన కుమారుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మరో అడుగు ముందుకు వేసి బీసీ కార్పొరేషన్ ను 50 మించి కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి పదవుల్లో సముచిత స్థానం కల్పిచారని తెలిపారు. ఆయన మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రిగా కొనసాగేలా తామంతా పని చేస్తామని ప్రకటించి, ఆయన చిత్రానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - మారేడుమిల్లి : రంపచోడవరం మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్ రాజేష్ శనివారం మారేడిమిల్లి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మారేడుమిల్లి బొలెరో యూనియన్ యాజమాన్యంతో జడ్పీ హైస్కూల్లో సమావేశం అయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి పర్యాటక ప్రాంతంలో బొలెరో, జీపులు పర్యాటకులను చేరవేస్తున్నారు, దీనిలో భాగంగా అనేక వాహనాలు నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలుగా తిరుగుతున్నాయని, వాటిని తక్షణమే ట్రాన్స్పోర్ట్ వాహనాలుగా రికార్డులు నెలాఖరులోపు మార్చుకోవాలని బొలెరో యాజమాన్యానికి తెలిపారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలతో అద్దెకు తిప్పినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ట్రాన్స్పోర్ట్ వాహనాలకు ఇన్సూరెన్స్, పొల్యూషన్, పర్మిట్ రికార్డులు ఉండాలని వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ ఆనంద్ ఇన్న, సునీల్ కిషోర్ రెడ్డి, ఎండి ఏఎస్ఏ బాబా, ఎస్కే ఖాదర్, లోతా లక్ష్మణ్ రెడ్డి, సుబ్బారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్ అనుకూలంగా క్రీడా ఏర్పాట్లు

విశాలాంధ్ర - చింతూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు లాంగ్ జంప్ ప్రాక్టీస్ పొందేందుకుగాను ఉపాధ్యాయుల విద్యార్థుల కోరిక మేరకు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శనివారం క్రీడా మైదానంలో ఉచితంగా లాంగ్ జంప్ చేసేందుకు జెసిపి ద్వారా జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. అడుగు లోతు 10 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన లాంగ్ జంప్ ప్రదేశంలో ఇసుకతో నింపి లాంగ్ జంప్ అనుకూలంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ పాఠశాల నుంచే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించటం జరుగుతుందని. క్రీడలు ఆరోగ్యానికి విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయన్నారు. పాఠశాలకు ఇతర క్రీడా సామాగ్రి కూడా కోరినట్లయితే కావలసిన లిస్టు తయారుచేసి అందజేస్తే తాను ఏర్పాటు చేస్తామని ఉపాధ్యాయులతో చెప్పడం జరిగింది. కోరిన వెంటనే లాంగ్ జంప్ ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాటు చేసినందుకు జమాల్ ఖాన్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఇంటి నుంచి వెళ్లగొట్టిన కోడలిపై చర్యలు తీసుకోలేని ప్రభుత్వం దండగ : వృద్ధురాలి ఆరోపణ



విశాలాంధ్ర - రావికమతం : ప్రభుత్వం తనకు కేటాయించిన పక్క ఇంటి నుంచి గెంటీసిన కోడలిపై నెలల తరబడి చర్య తీసుకోని ప్రభుత్వ అధికారులు ఎందుకని వృద్ధురాలు నమ్మి దేవుడమ్మ ప్రశ్నిస్తుంది. మండలంలో తట్టబంద పంచాయతీ బురుగు పాలెం గ్రామానికి చెందిన నమ్మి దేవుడమ్మ ఇదే గ్రామంలో నివాసముంటున్న కుమార్తె జోగా రాజులమ్మ లకు ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇల్లు రెండు పోర్షన్ లుగా ఇద్దరు కలిపి నిర్మించుకున్నామని తెలిపారు ఒకదానిలో తనతో పాటు కుమారుడు అప్పలనాయుడు మరొక పోర్షన్లో కుమార్తె రాజులమ్మ కుటుంబం నివసిస్తున్నామని తెలియజేశారు. తన కుమారుడు అకాల మరణం అనంతరం కోడలు నాగమణి తనతో పాటు, తన కుమార్తె రాజులమ్మ ఇరువురును ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ఇంటి నుంచి బలవంతంగా గెంటివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడు అప్పలనాయుడు మరణానంతరం రావికమతం తాసిల్దార్ కార్యాలయం వారు జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో వారసురాలుగా కోడలు నాగమణిని మాత్రమే అని ధ్రువీకరించడంతో దీని ఆధారంగా చిరకాలంగా నివసిస్తున్న ఇల్లు తన హక్కు అని బలవంతంగా తనతోపాటు కుమార్తెను ఇంటి నుంచి గెంటి వేసిందని వృద్ధురాలు దేవుడమ్మ కళ్ల నీళ్ల పర్యంతమైంది ఇదిలా ఉండగా తన కుమార్తె జోగా రాజులమ్మకు చెందిన 8 0సెంట్లు భూమిని తన కుమారుడు జీవించి ఉన్నప్పుడు భూమి హామీగా పెట్టి అప్పు చేస్తున్నారని కుమార్తెను నమ్మించి వేరొకరికి పూర్తిగా భూమిని విక్రయించారని దేవుడమ్మ వాపోయింది ఈ కారణంగా తన కుమార్తె కూడా జీవనాధారం లేక నివసించదానికి లేక పూరి పాకలో తనతో పాటే ఉంటుందని వివరించింది ఇదే విషయాన్ని ఈ ఏడాది ఏప్రిల్ లో రావికమతం తాసిల్దార్‌కు, పోలీస్ స్టేషన్ కు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎటువంటి చర్య లేదని ఆమె ఆక్షేపించింది ఈ కారణంగా ప్రస్తుతం పూరి పాకలో చలికి తాళలేక ఇబ్బంది పడుతున్ననని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

61వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక్ ప్రాంతం పరిధిలోని 61 వ వార్డు ప్రాంతంలో శని వారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని స్థానిక వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించడం జరిగింది ఇంటిం టికి వెళ్లి కరపత్రాన్ని పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రతి పౌరుడుపై అప్పుమోపిన ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర - నర్సీపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడిపై ఎనిమిది కోట్ల 25 లక్షల 549 రూపాయల అప్పును మోపి ప్రజల నడ్డి విరిచే చందంగా వ్యవహరిస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయబాబు అన్నారు. నర్సీపట్నంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కానీ ప్రజలు ఏపీ హేట్స్ జగన్ అంటున్నారని విజయ్ అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పది పైసలు ప్రజలకి విసిరి 90 పైసలు జగన్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పేరుతో ట్రూ అప్ చార్జీలంటు ప్రజల నడ్డి పై భారం మోపుతున్నరన్నరు. నాసిరకం బ్రాందీలు అమ్మి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనని ఇటువంటి ప్రభుత్వాలు ప్రజలకు ఏం మేలు చేకూరుస్తాయని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు వంటివని అలాంటి వాటిని నాశనం చేసి జగన్ ప్రజలతో చెలగాటమాడుతున్నారన్నారు. పోలవరం జాతీయస్థాయి ప్రాజెక్టు అంటూనే ఇప్పటికీ పూర్తి చేయకుండా 7.9% పనులతో ఆపేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ప్రజలను మోసం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 5% బీసీలకు దూరం చేసి, జాబ్ కేలండర్

పేర్లతో నిరుద్యోగ యువతను మోసం చేస్తుందన్నారు. త్వరలోనే జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అవినీతికి మారుపేరుగా నిలిచారని, రహదారి విస్తరణ పేరుతో నాసిరక%శీ% మెటీరియల్ బూడిద వాడి ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. మాకవరపాలెం మండలంలో ఇసుక ర్యాంపుల్లో ఇసుక ని మున్సిపాలిటీ రహదారి విస్తరణ పనులకు ఉపయోగించకుండా తన అనుచరులకు ఇసుక ర్యాంపులను అప్పజెప్పి సొమ్ము చేసు కుంటున్నారని విమర్శించారు. ఇటీవల మాకవరపాలెం ఇసుక వ్యాపారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సర్వేశ్వరరావు దగ్గరుండి ఇసుకను తరలించిపోయారని ఒక వ్యక్తిని కూడా ట్రాక్టర్ తో ఢీ కొట్టి మరణానికి కారణమయ్యాడన్నారు. అదే మండలంలో భూముల వ్యవహారానికి సంబంధించి రాయలసీమ ఎమ్మెల్యే తో మంతనాలు జరిపి ఎంపీపీ సత్యనారాయణ తో ధర్నా చేయించి అక్కడ వ్యవహారం చేశారని దాంట్లో కూడా ఎమ్మెల్యే గణేష్ అవినీతికి పాల్పడ్డారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే నర్సీపట్నం వచ్చి గణేష్ ఇంట్లో మంతనాలు జరిపారని దానికి సంబంధించి ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయన్నారు. మతిలేని బుద్ధిలేని పనులతో ఎమ్మెల్యే గణేష్ వ్యవహరిస్తున్నా రన్నారు. వందల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించే తాండవ గేట్లు కూడా మరమ్మతులు చేయించకుండా ఎమ్మెల్యే కాలయాపన చేస్తున్నారన్నారు . కనీసం తాండవ ప్రాజెక్టు , ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఎప్పుడూ రివ్యూ సమావేశాలు నిర్వహించిన పాపాన పోలేదన్నారు. 40 ఏళ్ల చరిత్రలో అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు , డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, ఏరియా ఆసుపత్రి ,స్కేటింగ్ రింగ్ నిర్మాణాలు, రహదారులు నిర్మించామని వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి అభివృద్ధి చేశారో చెప్పాలంటూ ప్రశ్నించారు. గోల్కొండ మండలంలో ఆరిలో పనులు అదిగో ఇదిగో అంటూ ఇప్పటికి కాలియా పని చేసి రహదారి పూర్తికాకుండా ఆపేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కుతుందన్నారు .సోషల్ మీడియాలో పోస్టు పెడితే ఆస్తులు జప్తు చేసి అరెస్టులు చేస్తామంటూ సిఐడి చీఫ్ సంజయ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గణేష్ నర్సీపట్నం లో ఇసుక ర్యాంపులకు అదే విధంగా మున్సిపాలిటీలో రహదారి విస్తరణ నాసిరకం పనులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి కావాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును దేశ ప్రధానిగా ప్రజలు చూడాలని ఆకాంక్షిస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు. బి.వి.రామ్ అన్నారు. తెలుగు శక్తి ఇటీవల విడుదల చేసిన. "తెలుగువీరలేవరా - బాబు కోసం కదలిరా" ఆడియో సక్సెస్ మీట్ ను నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో రాజకీయ అనుభవం, తిరుగులేని ప్రజాదరణ కలిగిన చంద్రబాబు నాయుడు అవసరం ఆంధ్రప్రదేశ్ కన్నా.. దేశానికి ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత అధ్వానంగా ఉందని.. రాబోయే ఎన్నికలలో తమ గెలుపు పై తమకే నమ్మకం లేక.. రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అంటూ థర్డ్ పార్టీ చేయాల్సిన ప్రచారాన్ని ఆ పార్టీకి చెందిన అగ్ర నాయకులే చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చేకూరుతుందన్నారు. జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ అరాచక పాలన కొనసాగిస్తున్న వైసీపీకి ప్రజల నుంచి ఓట్లను అడిగే నైతిక హక్కు లేదన్నారు.సమావేశం అనంతరం టపాసులు కాల్చి నరకాసురు పోవాలి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, పార్లమెంటు కమిటీ మహిళా ప్రతినిధి శతపతి మంగాదేవి, పి.వసంతరావు టిడిపి 14 వ వార్డు అధ్యక్షులు, ఏ.వి.ఎల్.నరసింహారావు,సత్యం అధిక సంఖ్యలో మహిళలు యువత పాల్గొన్నారు.

శ్వాస అందక ఐదు నెలల బిడ్డ మృతి

విశాలాంధ్ర - జిమాడుగుల : మండలం గేమిల్లే పంచాయతీ లువావల్లి గ్రామంలో శ్వాస అందక ఐదు నెలల పసికందు మృతి చెందాడు వివరాలు ఇలా ఉన్నాయి లువ్వా పల్లి గ్రామానికి చెందిన రవికుమార్ శైలజ మొదటి సంతానమైన ఐదు నెలల బాబు గత మూడు రోజుల నుండి శ్వాస అందక ఇబ్బంది పడుతుంటే నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా బాబు పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడనుండి వైద్యులు విశాఖపట్నం కెజిహెచ్ కు తరలించారు అయితే బాబు పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలిపారు మెరుగైన వైద్యం అందక బాబు మృతి చెందాడని తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ పంచాయతీలో ఇప్పటిదాకా ముగ్గురు పైన చిన్నారులు మృతి చెందారు ఇప్పటికైనా ఉన్నతాధి కారులు వైద్య సిబ్బంది స్పందించి గ్రామాలలో బాలింతలు గర్భిణీలు పసిపిల్లలు దుస్థి చాలించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

4 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారభం

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ ఏనుగుఖైలు ఒరియా క్యాంపులో ఎం జి ఎన్ఆర్ఇజిఎస్ గ్రాంటు 4 లక్షల నిధులతో ట్రైబల్ వెల్ఫేర్ డిపా ర్టుమెంట్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణం కొరకు స్థానిక సర్పంచ్ నడిగొట్ల రాజు చేతుల మీదుగా పని ప్రారంభించినట్టు పంచాయతీ కార్యదర్శి వాసం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి మాడి రామన్న, బిసి సెల్ మండల అధ్యక్షుడు పిల్లా సత్యనారాయణ, వార్డు మెంబర్ ఏబులం మోహన్ బాబు, పుట్టపల్లి యోగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర - వి.మాడుగుల : వెలుగుల నిచ్చే దీపావళి ప్రతి కుటుం బానికి వెలుగుల దారి చూపాలని, చీకటిని పాం ద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజ యానికి ప్రతీకగా దీపావళి పండుగను రాష్ట్ర ప్రజానీకం చేసుకోవాలని ఉపముఖ్యమంత్రి బూడి ము త్యాల నాయుడు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు ప్రజానీకానికి దీపావళి శభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ, అభివృద్ధి, ఆరోగ్య వంతమైన దీపావళి పండుగలు సీఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో జరుపు కోవాలని మంత్రి తన క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - సీలేరు : నాటుసారా తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీలేరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు చాకిరేవు గడ్డ గ్రామం నుండి దారకొండ గ్రామానికి నాటు సారా తరలిస్తున్న కిముడు బుద్ర అనే వ్యక్తిని దారకొండ వద్ద పట్టుకున్నామన్నారు. ఆయన వద్ద 20 లీటర్ల నాటు నారాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..సమ్మె బాట పట్టిన టూరిజం కార్మికులు

విశాలాంధ్ర - చింతపల్లి : ఏపీ టూరిజం కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పాంగి ధనుంజయ్ అన్నారు. ఈ మేరకు ఏపీ టూరిజం లంబసింగి (హరిత రిసార్ట్స్) కార్మికులు చేస్తున్న సమ్మెలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ డి మరియు కలెక్టర్ సుమిత్ కుమార్ ల ఆధ్వర్యంలో గతంలో జరిగిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చకపోవడంపై సిఐటియు ఆధ్వర్యంలో అరుకు, అనంతగిరి, లంబసింగి ప్రాంతంలో ఏపీ టూరిజం కార్మికుల సమ్మె నేటి నుంచి కొనసాగుతుందని, సమస్య పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. టూరిజం కార్మికులను పర్మినెంట్ చేయాలని, 2010లో టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, ఒప్పంద, పొరుగు సేవల కార్మికులందరికీ హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని, రూల్ ఆప్ రిజర్వేషన్ అమలు చేసి విద్యార్హతలను బట్టి ఒప్పంద, పొరుగు సేవల కార్మికులకు పదోన్నతి కల్పించాలని, మరణించిన

కార్మిక కుటుంబానికి అదే కేటగిరిలో తక్షణం ఉద్యోగం కల్పించి ఈ పీ ఎఫ్ కై యాజమాన్యమే బాధ్యత వహించాలని, దినసరి కార్మికులందరినీ ఆప్కాస్ లో కలపాలని, కార్పొరేషన్ లో పనిచేసిన కార్మికులందరికీ గ్రాడ్యుటీ అమలు చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టులు గిరిజన కార్మికులతోనే భర్తీ చేయాలని, మరమ్మత్తులకు గురయిన యూనిట్లను తక్షణమే బాగు చేయాలని, చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు బస్ పాస్, ఏజెన్సీ అలవెన్సులు, వాషింగ్ అలవెన్సు పెంచాలని వీటితోపాటు యూనిఫామ్ ఇవ్వాలని, అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంగా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలనే న్యాయమైన డిమాండ్లతో సమ్మె జరుగు తుందన్నారు. ఏపీ టూరిజంలో కార్మికుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న టూరిజం శాఖ కార్మికులు టూరిజం లో అందిస్తున్న సేవలను గుర్తించక కష్టానికి తగిన ఫలితం ఇవ్వకపోవడం పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మె లో భాగంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం అవుతాయని అందుకోసం టూరిస్టులు అధికంగా రాకపోకలు జరిగే ఈ కాలంలో ఇది దృష్టిలో పెట్టుకొని తక్షణమే పాడేరు జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉన్నదని, లేదంటే టూరిస్టులకు ఏపీ టూరిజం పట్ల నమ్మకాలు పోయే పరిస్థితి ఉంటుందని, దానికి కారణం సంబంధిత టూరిజం శాఖ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి టూరిజం లంబసింగి నాయకులు కుర్ర రఘురాం చల్ల కృష్ణ, చేడంగి వరప్రసాద్, ఎస్ శ్యామల, పైలా గణేష్, కార్మికులు పాల్గొన్నారు.

టూరిజం కార్మికులతో చర్చలు విఫలం.. నేటి నుంచి ఏపీ టూరిజం కార్మికుల సమ్మె

సమ్మెతో మూతపడనున్న అరకులోయ మయూరి హిల్ రిసార్ట్స్ పున్నమి వ్యాలీ రిసార్ట్స్ అనంతగిరి హరిత హిల్ రిసార్ట్స్ బొర్రా గృహాలు తైడా జంగిల్ బెల్ లంబసింగ్ టూరిజం రిసార్ట్స్ లు:

విశాలాంధ్ర - అరకులోయ : ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలో పని చేస్తున్న టూరిజం కార్మికులతో ఆ శాఖ యాజమాన్యం జరిపిన చర్చలు విఫలం కావడంతో టూరిజం కార్మికులు శనివారం నుంచి అల్లూరి జిల్లాలోని పర్యాటకశాఖ యూనిట్లన్ని మూసివేసి సమ్మె చేయడానికి కార్మికులునిర్ణయించుకున్నారు.

తమ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ టూరిజం కార్మికులు నిరసనలు ఆందోళనలు శాంతియుత చర్చలు చేస్తూ అధికారులకు తమ గోడును వినిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే తమ సమస్యలు ఎంతకు పరిష్కరించకపోవడంతో సమ్మెబాట పట్టాలని నిర్ణయించుకున్న కార్మికులు గత నెల ఏడో తేదీ నుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తూ వచ్చారు. అయితే పర్యాటకశాఖ యాజమాన్యం స్పందించకపోవడంతో ఈనెల 11 నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు ఆ శాఖ యాజమాన్యానికి సమ్మె నోటీసులు జారీ చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్ర హిస్టరీ కమిషన్ తో టూరిజం యాజమాన్యం కార్మికుల మధ్య విజయవాడలోచర్చ జరిగింది. గత నెలలో గవర్నర్ కోట ఎమ్మెల్సీ కుంభ రవిబాబు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కూడా చర్చలు జరిగాయి అయితే ఇదిగో అదిగో అంటూ హామీలు ఇచ్చుకుంటూ వచ్చిన పర్యాటకశాఖ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు.

మించిపోయిన కార్మికుల పట్ల ఏమాత్రం కూడా స్పందించలేదు. శుక్రవారం కూడా అరకులోయ పున్నమి వ్యాలీ రిసార్ట్స్ లో పర్యాటకశాఖ ఆర్ డి శ్రీనివాస్, డిబిఎం హరిత, టూరిజం కార్మిక సంఘం నాయకులు అనంతగిరి జెడ్పిటిసి సభ్యుడు సిఐటియు గౌరవ అధ్యక్షుడు దిసరి గంగరాజు టోకూరు సర్పంచ్ మొస్య సమక్షంలో రోజంతా సుదీర్ఘంగా రాత్రి 8 గంటల వరకు చర్చలు జరిపిన ఫలితం లేకపోయింది. కార్మికుల ప్రధాన డిమాండ్ లైనా పర్మినెంట్ చేయాలని, 2010లో అప్పటి టూరిజం ఆ ప్రత్యేక సెక్రటరీ చందన ఖాన్ తో జరిపిన ఒప్పందం అమలు చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని సర్వీసు క్వాలిఫికేషన్ పద్ధతిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని కార్మికులకు పదోన్నతులు కల్పించాలని డైలీ వేస్ కార్మికులకు ఆప్కాస్ లో కలపాలని టూరిజం కార్మికులందరినీ గ్రాడ్యుటీ అమలు చేయాలన్న టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన వాటిలో ఏ ఒక్కటి కూడా చుక చూప లేదు. పైగా ఈ సమస్యలన్నీ టూరిజం కార్పొరేషన్ పరిధిలో లేదని, గవర్నమెంట్ పాలసీ అంశాలని చర్చల అనంతరం దూతగా వచ్చిన పర్యాటక శాఖ ఆర్డి శ్రీనివాస్ తేల్చి చెప్పడంతో కార్మికులకు వేరే ప్రత్యయం మార్గం లేకపోవడంతో సమ్మెబాటే శరణ్యమని ఏపీ టూరిజం కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మిక సంఘాల రాష్ట్ర డి గంగరాజు కార్యదర్శి బాబురావు అల్లూరి జిల్లా అధ్యక్షుడు నరసింహారాజు కార్యదర్శి అంజలిరావు నువ్వు స్పష్టం చేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పర్యాటకశాఖ రిసార్ట్స్ ముందు నినాదాలు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఫోన్లో కార్మిక సంఘం నాయకులతో సంప్రదించి నచ్చచెప్పి ప్రయత్నం చేసిన కార్మికులు నశే మీరా అంటూ సమ్మెకే మొగ్గ చూపారు. శనివారం ఉదయం ఆరు గంటల నుంచి అల్లూరి జిల్లాలోని ఆరు పర్యాటక శాఖ యూనిట్లన్నీ మూతబడనున్నాయి. కార్మికుల సమ్మె విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పర్యాటకులు పర్యాటక శాఖ యూనిట్లలో రిసార్ట్స్ లలో వచ్చి ఇబ్బందులు పడవద్దని కార్మికుల చేశారు. కార్మికులు విజ్ఞప్తి చేశారు.

జివిఎంసిలో ఘనంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : స్వాతంత్ర్య సమరయోధులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మన భారత దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ఆదర్శనీ యమని, స్ఫూర్తిదాయకమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర కార్యక్రమమైన మైనారిటీల సంక్షేమ దినోత్సవ సందర్భంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసి ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, జివిఎంసి అధికారులు, ఉద్యోగులతో కలసి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ, జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వ ప్రథమ విద్యాశాఖా మంత్రిగా పని చేశారని, వారి అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్, అబుల్ కలాం అనేది బిరుదని, ఆజాద్ కలం పేరని తెలిపారు. ఆయన 1888 నవంబర్

11 మక్కాలో జన్మించారని, భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరని అన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలి మొదలగు అనేక బాషలలో మంచి ప్రావీ ణ్యులని, భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యశాఖా మంత్రిగా పని చేసారని అన్నారు. వారి ఆదర్శ స్పూర్తిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో ప్రతి పేద ఇంటిలో గల విద్యార్థిని విద్యార్థులు వున్నత శిఖరాలను అధిరోహించాలనే ధృడ సంకల్పంతో ప్రతి విద్యార్థికి విద్యను అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నారని, ఆ దిశగా నవంబర్ 11న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనారిటీల సంక్షేమ దినోత్సవం రాష్ట్ర కార్య క్రమంగా జరుపుకోవాలని ఆంధ్ర రాష్ర ప్రజలకు పిలుపునివ్వడం ఒక మంచి పరిణామమని మేయర్ అన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జివిఎంసి నందు జరుపుకోవడం చాల ఆనందంగా వుందని సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవి కృష్ణ రాజు, అదనపు కమీషనర్లు డాక్టర్ వై.శ్రీనివాస రావు, ఎస్.ఎస్.వర్మ, ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలకు కొత్త మార్గాలు అన్వేషణ

విశాలాంధ్ర - హుకుంపేట : గిరిజన సహకార సంస్థ ద్వారా తమ ఉత్పత్తుల అమ్మకాలకు కొత్త మార్గాలు అన్వేషిస్తుందని జిసిసి డిఎం డి.సింహాచలం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన రైతులు పండించిన పంటల అటవీ ఉత్పత్తు లకు మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొం దేందుకుగాను వాటితో పాటు సామ ర్థ్యం పెంచడంతో పాటు అతి తక్కువ ధరలకు న్యాయమైన స్వచ్ఛమైన ఉత్పత్తుల అందించేందుకు గాను ఏజెన్సీ గిరిజ సంత ప్రాంతాలలో స్టాల్‌గా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. వీటి ద్వారా వారపు సంతలో జరిగే ప్రాంతాలలో స్టాల్లో ఏర్పాటు చేసి ఎమ్మార్పీ ధరల కంటే తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తు న్నామని తెలిపారు. కావున వారపు సంతలకు వచ్చే గిరిజనులు జిసిసి స్టాల్ లో దొరికే నిత్య సరుకులు కొనుగోలు చేసి జిసిసిని ఆదరించా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి సేల్స్ మెన్లు బి.కొండమ్మ, జి.సింహాచలం, కేబి నాగరాజు, కే.సుబ్బారెడ్డి, ఎస్.సందీప్ చారి,ఎం.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహింపబడిందని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ఈ. ఫ్లోరా తెలియజేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ, కరస్పాండెంట్ టి.తీయోపిల్లస్ మాట్లాడుతూ అక్షరాస్యత వల్ల విద్యార్థికి కలిగే ప్రయోజనాలు, నిరక్షరాస్యత వల్ల కలిగే నష్టాలు ఉన్నత విద్య యొక్క విలువ గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. వైస్ ప్రిన్సిపల్ ఏడికే రాజు మాట్లాడుతూ విద్యను బాల్యంలోను యవ్వనంలోను, వృద్ధాప్య దశలోను ప్రతి ఒక్కరూ అభ్యసిస్తూ ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం అనే అంశంపై పి పి టి ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు అదర్శ డిగ్రీ కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ఫ్లోరా, కళాశాల సెక్రెటరీ టీ. తియోపిలస్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఏవో రవిబాబు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ 3 యూనిట్ల పీవోలు ఈ సదస్సును ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సదస్సులో వందమందికి పైగా ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జనగణమన జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.

దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరాలి

కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు

విశాలాంధ్ర - చింతపల్లి : దేశం సుభిక్షంగా ఉండాలంటే కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు అన్నారు. జీ కే వీధి మండలం దారకొండ, దుప్పులవాడ' గుమ్మిరేవుల పంచా యితీలకు సంబంధించి ఆ పార్టీ జీకే వీధి మండల అధ్యక్షుడు కిల్లో చిరంజీవి అధ్యక్షతన దుప్పలవాడ పంచాయతీ గౌర్రిలోవ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్న పడాల్, అరకు పార్లమెంటరీ సీనియర్ నాయకుడు సమిరెడ్డి బాలకృష్ణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గరీబీ హటావో.. దేశ్ బచావో (పేదరికం తొలగించండి.. దేశాన్ని రక్షించండి) అనే నినాదం కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం పుట్టిన పార్టీ అన్నారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన, రైతుకు వెన్నెముఖ గా నిలిచిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రజలకు బ్యాంకు రుణాలు,ఇందిరమ్మ ఇల్లు, ఉచ్చితంగా కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ గృహాలకు 5 లక్షలు, ఇంటి గృహినికి 2500రూపాయలు, 500 కే వంటగ్యాస్, ఎకరానికి 15 వేల రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధాప్య పింఛను 4000, రెండు లక్షల వరకు రుణమాఫీ, చమురు ధరలు తగ్గింపు తదితర హామీలను అమలు చేస్తామని చెప్పారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో కేంద్ర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్ట్ : సీఐ స్వామినాయుడు



విశాలాంధ్ర - కొయ్యూరు : భార్యను హతమార్చిన కేసులో భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఎస్సై రాజారావు తెలిపారు. ఈ మేరకు ఎస్సై రాజారావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మూలపేట పంచాయతీ పాలమామిడి గ్రామానికి చెందిన కొర్ర సత్తి బాబు తన భార్య లక్ష్మిని ఈ నెల 10న కొట్టి చంపినట్లు హతురాలు లక్ష్మి తల్లి కిల్లో సీత కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సిఐ స్వామినాయుడు సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి వెళ్లి హతురాలి మృతదేహానికి శవపంచినామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. భార్య లక్ష్మిని హతమార్చి పరారైన నిందితులు సత్తిబాబుపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి శనివారం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ స్వామినాయుడు ఎస్సై రాజారావు తెలిపారు.

56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవములు

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం శాఖా గ్రంధాలయం నందు తే 14 11-2023ది నుండి తే 20-11-2023ది వరకు 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసామని, గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థుల కు వివిధ పోటీలు నిర్వహించి విద్యార్థులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేసి గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా నూతన సభ్యులు ను చేర్చు కొనుటకు ప్రత్యేకముగా ధరావత్తులు సేకరణ కార్యక్రమం గతములో గ్రంధాలయమునుండి ఇండ్ల కు తీసుకొని వెళ్లి ఇప్పటివరకు తిరిగి ఇవ్వని పుస్తకము లపై అపరాధ రుసుము ను రద్దు చేస్తాము అలాంటి దీర్ఘకాలము గా గ్రంధాలయము నకు తిరిగి ఇవ్వని పుస్తకములను గ్రంధాలయమునకు అప్పగించవలిసినదిగా పాఠకులును కోరాచున్నామని లైబ్రరీ అధికారి బి వీఎస్ అప్పారావు తెలిపారు.